
# రేణుక



"డాక్టరు గారు నేను యింక యింటికి వెళ్లేనా?" అంది రేణు. అప్పుడే వచ్చిన రోగికి ప్రిస్క్రిప్షను వ్రాసియిస్తున్న లేడీ డాక్టరు మంజుల తలఎత్తి చూసి, "ఆ... సరే వెళ్లు అమ్మతో ఒక గంటలో వస్తానని చెప్పు" అంటూ తన రోగితో మునిగిపోయింది. నెమ్మదిగా స్ప్రింగ్ డోర్ తెరచి బయటకు వెళ్లి కారు స్టార్టు చేసింది రేణుక.

కారు షెడ్డులో పెట్టి వస్తున్న కూతుర్ని చూసి, 'పిన్ని నీతో వస్తానంది రాలేదేం రేణూ' అని అడిగింది కమలమ్మ.

"లాయరు విశ్వనాథంగారి అమ్మాయికి జ్వరం అట. అక్కడ చూసి ఒక గంటలో వస్తానంది" అంటూ సోఫాలో కూలబడింది రేణు.

"నాయర్, అమ్మాయి వచ్చింది కాఫీ తీసుకురా" అని కేకవేసి అప్పుడే లోపలికి వస్తున్న భర్త నుద్దేశించి, 'డాక్టరు పని అంత సుఖం లేనిపని మరొకటి లేదు బాబూ, కూర్చుని మాట్లాడుకుందామన్నా తీరిక లేదు దానికి' అంది కమలమ్మ. రామనాథంగారు నవ్వి, 'ఎవరి సంగతి నువ్వు చెప్తున్నది మంజుల దా? దానికేమే రెండు చేతులా సంపాయిస్తున్నది. నాకన్నా లేదు అంత సంపాదన," అన్నారు.

"ఏం సంపాయించటం బాబూ నిదర వుండదు. సుఖం వుండదు" అంటూ ముఖం చిట్లించింది కమలమ్మ.

నాయరు తెచ్చిన కాఫీ తాగటం పూర్తి చేసి 'ఏం తోచటం లేదు అలా తిరిగి వస్తానమ్మా' అంటూ కారు షెడ్డువైపు నడిచింది రేణు. వెళ్తున్న కూతురువైపు చూసి కన్నులు వత్తుకుంది కమలమ్మ.

పూలతో అక్కడక్కడా తిరిగి పార్కు చేరేసరికి 6 గంటలు అయింది. మూలగా వున్న బెంచీమీద కూర్చుని ఆలోచనలో మునిగిపోయింది రేణు. కిలకిలమని నవ్వులు వినిపించేసరికి ఉలిక్కిపడి చూసింది. భార్యాభర్తలు యిద్దరు నవ్వుకుంటూ రేణు ముందు నించి వెళ్లిపోయారు. రేణు కన్నులలో నీళ్లు తిరిగినవి. తను కూడా ఎప్పటికయినా భర్తతో అలా నవ్వుతూ వుండే మధుర క్షణాలు వస్తాయా అనుకుంది. అమ్మ తనకోసం ఎదురుచూస్తుందని జ్ఞాపకం వచ్చి గబుక్కున లేచి నిలబడింది. వాచీ చూసుకుంది. ఎనిమిది అయింది. వడివడిగా తన కారువైపు నడిచింది రేణు.

హాలులో అడుగుపెట్టిన రేణుకు నవ్వులు వినిపించి పిన్ని వచ్చింది అనుకొని లోపలికి నడిచింది. 'ఏమమ్మా యింతసేపూ షికారా' అన్నాడు తండ్రి మందలించే స్వరంతో. 'నీది మరీ చాదస్తం బావా' అంటూ నవ్వింది మంజుల. రేణు ముభావంగా వుండటం చూసి 'ఏమమ్మా ఈమధ్య అలా నీరసంగా వుంటున్నావు వంట్లో బాగా లేదా' అంటూ ఆదుర్దాగా అడిగింది తల్లి.

"ఏదైనా టానిక్ తీసుకోరాదు రేణూ" అంది మంజుల.

"ఇంట్లో బాగా సేవుంటే కాని డాక్టర్! రామాపురం పేషెంటు ఎలావున్నాడు" అని అడిగింది రేణు.

"అదేమిటమ్మా పిచ్చి అని అనక అలా అంటావు అదేం బాగాలేదు" అంది తల్లి.

రేణు కొంచెం నవ్వి, "డ్యూటీలో వున్నప్పుడు అలా అనటంవల్ల అలవాటు అవుతుంది" అంటూ, "పిన్నీ నువ్వు రాత్రికి యిక్కడే వుంటావుకదూ" అని అడిగింది రేణు

"వుంటాను గాని తొందరగా గానమ్మా తల్లీ! యిందాకటినుంచి ఆకలి వేస్తోంది" అంది మంజుల. 'ఇప్పుడే బట్టలు మార్చుకువస్తాను' అంటూ తనగదిలోకి వెళ్ళింది.

"రేణు, రేణు చాలా తెలివైంది బావా. ఇంకొక్క ఆరు నెలలు నా దగ్గర వుంటే ఎమ్. బి. బి. ఎస్. ప్యాసవకపోయినా బాగా ప్రాక్టీసు చెయ్యగలదు" అంది మంజుల 'చిన్నప్పటినుంచి అంతే. ఒక్క కోర్సుఅన్నా తప్పకుండా డిగ్రీ తీసుకుంది' అన్నారు రామనాథంగారు.

'ఏమిటో బావా! చిన్నప్పుడే పెళ్ళిచేసి దాని జీవితం పాడుచేశాం' అంది మంజుల.

"ఏం చేస్తుంటావే నువ్వు మా మావగారికి ఆడపిల్లలు లేరు. చనిపోయేముందు మనవరాలి పెళ్ళి చెయ్యాలన్నారు దేనికీ చెప్పలేరు. తర్వాత మా విశ్వం సుదుకూడా పోయారు. ఆయన వుంటే యిలా అయ్యేదికాదు" అంది కమలమ్మ.

"ఇంతకీ అల్లుడు ఏమంటాడు బావా" అంది మంజుల

"ఏమంటాడు? మొన్నటిదాకా అబ్బాయి చదువుఅయ్యాక కోడల్ని తీసుకు వెళతాము అని ఉత్తరాలు వ్రాసింది వియ్యపురాలు. సరే అనుకున్నాం. మొన్న అతను బొంబాయి వచ్చాడట గోసం, మా ఆఫీసుకి వచ్చాడు బాల్యవివాహాలు అంటే తనకి సమ్మతంలేదుట మీ అమ్మాయికి ఇంకొక పెళ్ళి చేయండి అంటూ మొదలు పెట్టాడు. ఇంటికి రమ్మని ఎంత బతిమాలినా వినలేదు. నా మాటకి అవకాశం యివ్వకుండా వెళ్ళిపోయాడు. అసలు సంగతి ఏమిటోనని వియ్యపురాలికి వుత్తరం వ్రాశాను" అన్నారు రామనాథంగారు

"అందుకనే కాబోలు పండగలకి ప్రయాణంచేసి వచ్చేవాడు కాదు. వాళ్ళ ప్రత్యుత్తరం ఏమవుతుందో" అంటూ కంట తడి పెట్టింది కమలమ్మ.

"పూర్తిగా అక్కరయ్యా. వాళ్ళు మా అమ్మాయిని ఏలుకోము అంటూంటే మనం మాత్రం ఏం చేస్తాం. మన రేణుకు ఇంకొక పెళ్ళి చేస్తే సరి. చూస్తూ దాని జీవితం పాడుచేస్తామా ఏమిటి" అంది మంజుల. 'అంతే' అంటూ నిట్టూర్చారు రామనాథంగారు, రేణు రావటంచూసి అందరూ భోజనాలకి లేచారు.

* * *

మూర్తి ఇంటికి వచ్చేసరికి పార్వతమ్మ వుత్తరం చదువుతూంది. "ఎప్పుడూ లేనిది ఏమిటమ్మా ఆ ఉత్తరం అంత సీరియస్‌గా చదువుతున్నావ్" అన్నాడు.

కొడుకు ముఖంలోకి చూస్తూ, 'మీ మావగారి దగ్గరినించి. నువ్వు ఈ మధ్య బొంబాయి వెళ్ళావా" అంది తల్లి నవ్వుతూ వున్న మూర్తిముఖం కోపంతో ఎర్రబడింది. 'అవును వెళ్ళాను' అన్నాడు. 'రేణుకి మరొక పెళ్ళిచెయ్యమన్నావటగా నిజమేనా? అటువంటిమాట నీనోటివెంట ఎలా వచ్చిందిరా! ఈ సంబంధం కుదిరినప్పుడు మీ నాన్నగారు ఎంత సంతోషపడ్డారో నీకు తెలుసా" అంటున్న తల్లికి సమాధానం చెప్పకుండా కూర్చున్నాడు మూర్తి-విపరీతంగావచ్చిన కోపాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ.

**వి. గీతాకుమారి**

"ఇదివరకట నుంచి కోడల్ని తీసుకువస్తాను అంటే చదువు చదువు అంటూ తప్పించావు. ఆఖరికి యిదా నువ్వు ఆడిన నాటకం? మాట్లాడవేంరా మూర్తీ" అంది పార్వతమ్మ.

"నాకు యిష్టంలేదు" అన్నాడు మూర్తి.

"ఎందుకు యిష్టంలేదు అందం తక్కువా ఏమన్నానా."

తల్లిని తప్పించే ధోరణిలో-"చదువు ఏం చెప్పించలేదమ్మా దానికి బి. ఎ. అన్నా చదవకపోతే నా తరహాకు తగదమ్మా" అన్నాడు మూర్తి.

"చదువు ఎందుకులేదురా 4, 5. సం. క్రితం మీ మావగారు ఉత్తరం వ్రాశారు. అమ్మాయి స్కూలు ఫైనలు పాసయ్యింది చదివించనా వద్దా" అని, "సంసారంచేసే పిల్లలకి చదువు ఎందుకు చదివించొద్దని ఉత్తరం వ్రాశాను" అంది పార్వతమ్మ.

"ఏమయినాసరే నాకీ సంబంధం యిష్టంలేదు' అన్నాడు మూర్తి.

"ఏమయినాసరే కోడల్ని తీసుకువచ్చి నువ్వు ఏలుకోవలసిందే" అంది గంభీరంగా పార్వతమ్మ.

"అమ్మా...యిది నా జీవితసమస్య. నా యిష్టం వచ్చినట్టు జరగవలసిందే" అన్నాడు అంతకంటే తీవ్రంగా మూర్తి.

"మంచిది అలాగే కానియ్యి, రేపే నేను కాశీ వెళ్ళిపోతాను" అంటూ తనని తాను సంబాళించుకోలేక లోపలికి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

మర్నాడు ప్రొద్దుట మూర్తి నిద్రలేచి మేడదిగి కిందకి వచ్చేసరికి వాకిట్లో బండి వుండటం చూసి ఎవరువచ్చారా అనుకున్నాడు. ఎదురుగా వస్తున్న రామన్నని చూసి 'రామన్నా ఎవరొచ్చారు బండి వచ్చింది' అని అడిగాడు. రామన్న కళ్ళనీళ్ళు తుడుచుకుని -'అమ్మగారు కాశీ వెడుతున్నారు బాబూ, రాత్రే సామాను సర్దారు' అన్నాడు.

మూర్తి చేతిలో బ్రష్ కిందపడింది. నిన్న తనని బెదిరించటానికి అన్నారేమో అనుకున్నాడు. అమ్మ వెళ్ళిపోతుంటే అనుకునేసరికి అతని పట్టుదల సగం సడలిపోయింది. 'రామన్నా అమ్మ ఎక్కడవుంది' అని అడిగాడు 'దేవుడిగదిలో వున్నారు' అన్నాడు. రామన్న. గుమ్మం ముందుకువెళ్ళి లోపలికి చూశాడు మూర్తి. పార్వతమ్మ నిశ్చలంగా కూర్చుని దేవుడికి నమస్కారం చేస్తోంది. అమ్మా అని పిలిచాడు ఆవిడ కళ్ళు ఎత్తి కొడుకువంక చూసింది.

"ఏమిటమ్మా ఈ ప్రయాణం. నిన్ను వేడుకుంటాను. మానివెయ్యి అమ్మా" అన్నాడు.

"మీ నాన్నగారు పోయినదగ్గరనించి నిన్ను పెంచి పెద్దవాడిని చేశాను. ఇంక నీకు నా అవసరం తీరిపోయింది. పోనీలే, అవంతా ఎందుకు, నీ యిష్టం వచ్చిన వారిని పెళ్ళి చేసుకుని ఈ యింట్లో సుఖంగా కాపరం చెయ్యి. మహాలక్ష్మిని వెంట తీసుకువెడుతున్నాను. నా చావు కబురు దానివల్ల వింటావులే' అంది పార్వతమ్మ-చేతులలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్న కొడుకుని చూసి.

"నిన్ను వదలి వుండలేనమ్మా, కోడల్ని తీసుకువస్తాను. ఈ ప్రయాణం మానివెయ్యి" అన్నాడు మూర్తి. కొడుకుని దగ్గరకి తీసుకుని హృదయానికి హత్తుకుంది పార్వతమ్మ.

* * *

ఆ రోజు సాయంత్రం కమలమ్మ హాలులో కూర్చుని పుస్తకం చదువుకుంటోంది. ఇంతలో రామనాథంగారు హడావిడిగా రావటం చూసి ఏమిటండీ ఆ కంగారు అంది. 'కమలా అల్లుడు వుత్తరం వ్రాశాడే అమ్మాయిని ఎల్లుండే పంపించమని' అన్నాడు.

తండ్రి: పేపరంతా కూడితే 6 మార్కులున్నాయ్ దీనిపైన అరవై ఏగు అని ఉందేంరా?!

కొడుకు: మరేంలేదునాన్నా, మాస్టారు 5 మార్కులు కలుపుకోమన్నారు.

# అన్వేషణ

## "కనుపించుటలేదు"

చెవిటపల్లి గ్రామవాస్తవ్యులైన కొరువలుపు సుబ్బారావుగారు తెలియపర్చిన దేమనగా,

'గత నాలుగు దినములనుండి నా జ్యేష్ఠపుత్రుడు కనుపించుటలేదు. పేరు కృష్ణావతారము. వయస్సు తొమ్మిదిసంవత్సరాలు ఎత్తు మూడు అడుగుల ఆరుఅంగుళములు. శరీరపు వర్ణన కొరువలుపు. ముఖం నుదుట పెద్ద మచ్చ. శరీరపు చొక్కా రంగు ధూమవర్ణము.

వరా :- పిల్లవాడిని పట్టి తీసుకొచ్చినవారికి ప్రయాణపు చార్జీలు, నూటపదహార్లు సమర్పించుకొని సత్కారము చేయగలవాడను.

అని ఆనాటిపత్రికలో తప్పిపోయిన పిల్లవాడితాలూకు ఫోటో ఒకటిఅచ్చువేయబడివున్నది. ఈప్రకటన నాకెంతో ఆనందము కలుగజేసినది. కారణము లేకపోలేదు. చెవిటపల్లి మా గ్రామానికి నాలుగుమైళ్ళే ఉంటుంది. తప్పించుకొన్న కుఱ్ఱవెధవ మా ఊరు వచ్చి రైలెక్కాల్సిందే. ఈ నాలుగు రోజులలో ఎక్కడికి వెళ్ళి వుండడని, ఈ ప్రాంతములలోనే ఎక్కడో తిరుగుతూ ఉంటాడని అనుకొన్నాను.

ఇక నేనొక కార్యక్రమము తయారుచేసుకొని వెంటనే కార్యానికి ఉపక్రమించాను. నేను ఏ పని చేసినా నూటపదహార్లు కండ్లముందు తాండవమాడుతున్నాయి. కొత్త పాటలో ఆహారమును పడవేసుకొని ఆ రోజు దిన పత్రిక చేతపట్టుకొని టేపు ఒకటి జేబులో వేసుకొని బయల్దేరాను.

నేను రైల్వేస్టేషనుకు వెళ్ళేసరికి పట్టణము బండి ఒకటి కూతవేసుకొంటూ వచ్చి ప్లాటుఫారముపై నిలబడి వుంది. నేను హడావుడిగా ప్రతిపెట్టెను గాలించటము మొదలెట్టాను. ఒక పెట్టెలో కుఱ్ఱవెధవ ఒకడు బెంచీల క్రింద నక్కి కూర్చుని నన్ను చూస్తున్నాడు.

నాకు అనుమానము వేసింది. తప్పకుండా వాడే వీడయి వుంటాడనుకొని పత్రికలోని ఫోటోతో పరిపోలుస్తున్నాను. ఫోటోతో దగ్గఱ పోలికలు నాకు కనపడ్డాయి. వెంటనే బయటకి లాగుకొని వచ్చి గబగబ టేపుతీసుకొని కొలత వేసుకొన్నాను. ప్రకటించిన కొలతకన్నా కొంత తక్కువే ఉన్నాడు. పేపరులో ఏమన్నా తప్పు పడిందేమోనని సరిపెట్టుకొన్నాను.

చొక్కా మూర్చాడలే వుంది. మురికి పట్టి చినుగులు పట్టిన చొక్కా తొడుక్కొని ఉన్నాడు. ముఖం నుదుట రూపాయి కాసంత మచ్చయున్నది. నేను ఆదరముతో చెయిపట్టుకొని "నీ పేరేమిటబ్బాయి" అని అడిగాను. అప్పటి వరకు నన్ను ఓరాకొసిని చూస్తున్నట్టు చూస్తున్నాడు.

పట్టణము రైలుబండి మెల్లగా ప్లాటుఫారమును విడువపోతున్నది. ఉన్నట్టుండి కుఱ్ఱవెధవ నా చేతిని కసిదీరా కొఱికి రక్తముకళ్ళజూచి మరీవెళ్ళాడు. నేను నిర్ఘాంతపడిపోయి తిరిగి తేరుకుని వాడికోసం రైలు వెంబడి కొంత దూరము పరిగెత్తాను. వాడు పెట్టెలో నుండి కొంటెగా వెక్కిరించాడు. హతాశుడనై ఈ తొలి ప్రయత్నము భగ్నమైపోగా కాళ్ళీడ్చుకొంటూ తిరిగి వచ్చాను. ఆ మర్నాడు మా ఊరి చివరలో నున్న అనాధశరణాలయానికి వెళ్ళాను. నాకు ఇక్కడ చుక్కెదురయింది. గేటు దగ్గఱ ఘూర్ఖా వాడొకడు భుజాన తుపాకి ఒకటి వేసుకొని పహరాకాస్తున్నాడు. వాడిని చూచేసరికే పై ప్రాణాలు పైనే పోయాయి. వాడు నన్ను చూచి చెయిచాపాడు.

ఘూర్ఖావాడు తప్పక బీడీ కోసమే చెయిచాపాడని తలంచి రెండు బీడీలు చేతిలో పెట్టాను. రెండు బీడీలు చాలలేదేమో కండ్లెఱ్ఱ జేసి నన్ను మింగేద్దామన్నట్లు చూస్తున్నాడు. ఇంకో నాలుగు బీడీలు తీసి చేతిలో పెట్టబోతున్నాను. నా రెండు బీడీలు మొహాన కొట్టి "అరే చేరఖావ్ జావ్ రే, జావ్!" అంటూ తుపాకిని చూపించాడు. నాకు అక్కడ ఉండుట ఉచితముగా తోచక పహరా గోడచుట్టూ ప్రదక్షిణం చేస్తూ, తోటలో పనిచేయుచున్న అనాధల బాలురను జాగ్రత్తగా పరిశీలించాను. నాకు కావలసినవాడు దొరకలేదు.

లోనికెట్లయిన ప్రవేశిద్దామనుకొనేటంతలో కారొకటి లోనికి ప్రవేశించబోతున్నది. ఘూర్ఖా గేటు తెరచుటకు వెళ్ళాడు. ఇదే సమయమనుకొని కారువెనక పట్టుకూర్చుని లోనికి జొరబడి పోయాను.

నాకు కావలసినవాడికోసమై శరణాలయం గదులన్నియు వెదికాను. పత్రికలోని ఫోటో ప్రతివారికి చూపించాను. మాకు కనుపించలేదంటే మాకు కనుపించలేదన్నారు. హతాశుడనై ఘూర్ఖా వేడిచూపులతో కొంపకు చేరుకొన్నాను.

పదిదినములు గడిచినప్పటికీ వాడు దొరకలేదు ఒకవేళ మనసు మార్చుకొని ఇంటికి చేరుకొన్నాడనే సందేహం కలిగింది.

చెవిటపల్లి వెళ్ళి సుబ్బారావు గారి ఇల్లు వాకబుచేశాను. తీరా వారింటికి వెళ్ళేసరికి, వారింటిముందుగా వాడెవడో పారిపోయిన వాడి పోలికలన్ని ఉన్న కుఱ్ఱకుంక పడిపడిగా పోతున్నాడు. మాఱుమాటాలోచించకుండా వెనుకపాటుగా వెళ్ళి గబుక్కున వాటేసుకొని వాళ్ళింటికి లాక్కొని వచ్చాను.

అప్పుడే సుబ్బారావుగారు కాబోలు బొజ్జ ఊపుకొంటూ యమధర్మరాజును తలపిస్తూ వాకిట్లోకి వచ్చారు. నన్నూ, చేతిలోని వారబ్బాయిని చూచి 'ఏమిటండోయ్ మా అబ్బాయిని అంగడికి పంపిస్తుంటే ఇటు లాక్కొచ్చారు. ఇంతకీ మిమ్మల్నేమన్నా అన్నాడా?" అని ప్రశ్నలవర్షం కురిపించాడు.

నేను మెల్లిగా విషయము గొణిగాను.

"ఓ! అదా, కుఱ్ఱకుంకలు ఎక్కడికి వెళ్తారండి. ఏదో అలిగి రెండురోజులు వాళ్ళ స్నేహితుని ఇంట్లోఉండి వాడే తిరిగి వచ్చాడండీ" అని సవినయముగా చెప్పారు.

ఇక నా అన్వేషణకు సిగపడి ఈ జన్మలో ఇటువంటి కార్యాలకు పోబోనని నెత్తిన గుడ్డవేసుకొని వచ్చాను ★

—తుమ్మల రాఘవరావు

---

## రేణుక

కమలమ్మ సంతోషంగా 'నిజంగా నే! అంతా ఆ రామచంద్ర ప్రభువు దయ. ఏమండీ అమ్మాయి వెళ్ళేప్పుడు అన్నీ పెట్టి పంపించవద్దూ' అంది.

"అవన్నీ ఇప్పుడు వద్దని వ్రాశాడే, మరొకసారి పెట్టి పంపించవచ్చులే" అంటూ, 'అమ్మాయి ఏదీ' అని అడిగాడు.

'గదిలో వుంది,' అంటూ, "అమ్మాయ్ నాన్న పిలుస్తున్నారు. పిలుస్తున్నారే" అంటూ కేకవేసింది కమలమ్మ. రేణు బయటకు వచ్చి తలితండ్రుల సంతోషం అర్థం గాక చూస్తూ నిలుచుండిపోయింది.

రామనాథంగారు నవ్వుతూ "మీ ఆయన పుత్రిం వాళాపొమ్మ ఎల్లుండే ప్రయాణం' అన్నారు.

"ఎల్లుండేనా నాన్నా" అంటూ ప్రశ్నించింది రేణు. "అవునమ్మ భగవంతుడు యిన్నాళ్ళకి జాలిని కనికరించాడు" అంటూ భక్తితో కళ్ళుమూసి నమస్కరించారాయన. రేణు, చెమ్మగిల్లిన కళ్ళు క్రిందికి దించి, 'మీ యిష్టం నాన్నా' అంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది.

* * *

రేణు వెళ్ళేది ఆ రోజే. కారు గుమ్మంలో సిద్ధంగా వుంది. సామానంతా కారులో పెట్టేశారు. మంజులకి నమస్కరిస్తూ- "నువ్వు పినతల్లివే గాక గురువు కూడా. నీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియటంలేదు" అంది రేణు. రేణుని ఆశీర్వదించి, 'నేను చేసిందమాత్రం ఏముందమ్మా నీ తెలివితేటలతో పైకివచ్చావు, ఆ పైన కొంచెం రాగానే ఆ త్రింగ్ వాసాను మీ ఇద్దరూ కలిసిరండి' అంది మంజుల పిన్ని. 'అమ్మకు ధైర్యం చెబుతూ వుండు' అంటూ తల్లి పాదాలకు నమస్కరించింది. కమలమ్మ కూతురు తల నిమురుతూ అలాగే వుండిపోయింది. మంజుల రేణుని కారులో ఎక్కించి చిన్న సూట్ కేసు యిస్తూ 'ఇందులో ఖరీదయిన యింజక్షను బాటిల్సు వున్నాయి. నా జ్ఞాపకార్థం వుంచు' అంటూ కౌగలించేసింది. కారు బయలుదేరి వెళ్ళిపోతూంటే ముసురుబారిన కళ్ళతో అటే చూస్తూ నిలుచుండిపోయింది కమలమ్మ.


బండి బెజవాడ ప్లాట్ ఫారమ్మీదకు వచ్చి ఆగింది. రామనాథంగారు ఆదుర్దాగా అల్లుడికోసం చూస్తారు, ఎవరూ రాకపోయేసరికి ఆయనముఖం చిన్నబోయింది. సామాను కూలీకియిచ్చి యిద్దరూ ప్లాట్ ఫారము బయటకు వచ్చారు. ఆయన ముఖం ఎంతో వంతో వెలిగింది, 'అదుగో నమ్మ మూర్తి' అన్నారు. ఎదురుగా వస్తున్న భర్తనుచూసి సిగ్గుతో రేణు ముఖం ఎర్రబడింది. ఇంత అందమయిన మనిషికి అంతకోపం ఎక్కడిది వుండా అనుకుంటూ మనసులో నవ్వుకుంది రేణు. మూర్తి దగ్గరకువచ్చి- బండి 'రైట్ టైముకు వచ్చినట్లుందే' అంటూ 'సామాను కారులో పెట్టమని డ్రైవరుకు పురమాయించాడు. 'కారు మనదేను. డ్రైవరు యింటికి తీసుకువెళతాడు. మీరు వెళ్ళండి, నేను బజారులో పని చూసుకువస్తాను' అంటూ వెళ్ళిపోయాడు మూర్తి. అల్లుడి ప్రవర్తన అర్థం ఎంతమాత్రం కాలేదు. అమ్మాయిని తీసుకుమ్మని సరిగ్గా పలకరించకుండా వెళ్ళిపోతాడేమా అని విస్తుపోతున్న ఆయన, కూతురు పిలుపుతో కారులో కూర్చుని యింటికి పోనియ్యవోయ్ అన్నారు.

కారు యింటిముందు ఆగగానే పార్వతమ్మ ఎదురుగావచ్చి లోపలికి తీసుకువెళ్ళింది. రామనాథంగారు కాళ్ళు కడుక్కుంటూ- 'పార్వతమ్మా అమ్మాయిని ఎవరూ యిక్కడికి తేరా ఏం' అన్నారు. 'లేదు అన్నయ్యా! కోడల్ని తీసుకురావటానికి తొందరలో ముహూర్తం పెట్టవలసి వచ్చింది, వాళ్ళొచ్చేవరకే వారంరోజులలో' అంది.

ఆ రాత్రి చాలా ప్రొద్దుపోయినతర్వాత యింటికి వచ్చి నిశ్శబ్దంగా పైకి వెళ్ళి పడుకున్నాడు మూర్తి.

ఆ మర్నాడు పార్వతమ్మని పిలిచి రెండు మూడురోజులలో శోభనం చేయటానికి ముహూర్తం పెడితే బాగుంటుంది, నేను వెళ్ళిపోవాలమ్మా' అన్నారు రామనాథంగారు. 'అలాగే అన్నయ్యా వాడినీ కనుక్కుంటాను' అంది పార్వతమ్మ. రాత్రి భోజనం వడ్డిస్తుంటే దగ్గర కూర్చుని- 'బాబూ తొందరలో అష్టమం తీరితే వెళ్ళిపోవాలంటున్నారు మీ మామగారు. ఈ వారంలో ముహూర్తం పెట్టించమంటావా?' అంది పార్వతమ్మ మామూలుగా. భోజనం చేస్తున్న మూర్తి తలఎత్తి 'ఏం అంత తొందర' అన్నాడు. 'తొందర కాదురా నీకూ పాతిక దాటినయ్యి. దానికి యిరవయ్యి దాటినయ్యి" అంది తల్లి. "ఇప్పుడప్పుడే ఏం మాట్లాడకు. కంపెనీ పనిమీద ఫారిన్ వెళ్ళాలి. ఆరునెలల వరకూ రాను" అంటూ చెయ్యి కడుక్కుని బయటకు వెళ్ళిపోయాడు మూర్తి.

ఒకవారం రోజులు వుండి రామనాథం గారు వెళ్ళిపోయారు. మందంగా రెండు నెలలు గడిచిపోయాయి కోడలిముఖం చూస్తే పార్వతమ్మకి గుండె ఆగేదికాదు! ఆఖరికి పత్రం భోజనం మరం నిద్ర అన్నట్లు వుంటున్నాడు మూర్తి. పార్వతమ్మ బొద్దలంమీద రేణు ఎప్పుడయినా పలకరించినా వినకుండా బయటకు వెళ్ళిపోయేవాడు. తన బ్రతుకు అడవి కాచిన వెన్నెల అయిందని కుమిలి



# రేణుక

పోయింది రేణు. మనశ్శాంతి కోసం అత్తగారికి వంటలో సహాయం చేసేది. విశ్రాంతిగా వున్నప్పుడు అత్తగారికి భాగవతం, రామాయణం చదివి వినిపిస్తూ కాలం గడిపివేస్తోంది రేణు. ఒకరోజు కోడల్ని దగ్గర కూర్చో బెట్టుకుని 'అమ్మాయ్ నీకు చదువు రాదని వాడు బాధపడుతున్నాడు. నువ్వు స్కూలు ఫైనలు చదివావుగా, ప్రయివేటు పెట్టించుతాను. నువ్వు శ్రద్ధగా చదివి ఆ తర్వాత పరీక్ష కట్టమ్మా' అంది పార్వతమ్మ.

రేణు ఆశ్చర్యపోయింది. తను బి. ఎ ప్యాసయినట్టు తన తండ్రి చెప్పలేదా? ఏమీ తెలుసుకోకుండా మూర్తి తనమీద అయిష్టత చూపాడా. అయితే తను కూడా ఏమీ తెలియనట్టు నటించి ఈ అవమానానికి తగిన జవాబు చెప్పాలని అనుకుంది రేణు.

కోడలు ఆలోచించటం చూసి 'ఈ ఒక్క సారి నా మాట వినమ్మా, నీ కాపురం యిలా అయ్యిందని ఎంత బాధపడుతున్నానో ఆ భగవంతుడికి తెలియాలి' అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది పార్వతమ్మ. రేణు కన్నులు కూడా చెమ్మగిల్లాయి. 'ప్రయత్నం అత్తమ్మా' అంది.

ఒక రోజు పార్వతమ్మ కోడల్ని పిలిచి, "మంగళగిరిలో వుత్సవాలు జరుగుతున్నాయి. కనుస్వామి వంటతీసుకు వెళ్ళి చూసి వస్తానమ్మాయ్" అంది. 'అలాగా! వెళ్ళిరండి అత్తయ్యా" అంది రేణు. ఆమరునాడు పార్వతమ్మ వూరికి వెళ్ళిపోయింది.


ఆ రాత్రి మూర్తి చీకటిపడినా ఇంటికి రాలేదు. అంత ఇంటిలోనూ ఒక్కతే భర్త కోసం ఎదురుచూస్తూ కూర్చుంది రేణు 10 గం. అయ్యింది. పని వాళ్ళంతా భోజనాలు చేసి పడుకున్నారు. భర్త కోసం ఎదురు చూస్తూ అప్పుడే కళ్ళుమూసిన రేణుకి కారు హారన్ వినిపించి వులిక్కిపడి లేచింది. డ్రైవరూ ఎవరో అబ్బాయి మూర్తిని మోసుకు రావటం చూసి నిశ్చేష్టురాలైంది.

మూర్తిని మంచం మీద పడుకో పెట్టి అతను అన్నాడు 'నేను మూర్తి స్నేహితుడిని రాజా అంటారు" అని పరిచయం చేసుకుని, మూర్తి మాట్లాడుతూ స్పృహతప్పిపోయాడనీ వెంటనే ఎక్కించుకు తీసుకు వచ్చానని అన్నాడు. రేణు పిచ్చి చూపులు చూస్తూ రాయిలా నిలుచుండిపోయింది. 'మీరు ఏమీ కంగారు పడకండి, నేను వెళ్ళి డాక్టరును తీసుకు వస్తాను' అంటూ వెళ్ళిపోయాడు రాజా. భర్త దగ్గరకు వెళ్ళి నుదుటి మీద చెయ్యి వేసి చూసింది. జ్వరం బాగా వుంది. మెదడుకి సంబంధించిన జ్వరం అని తెలుసుకుంది. తనని గురించి విపరీతంగా ఆలోచించటం మూలాన ఇలాగ అయిపోయారు అనుకుంది రేణు. తన మూలాన అతను యింతగా బాధపడటం సహించలేకపోయింది. అతనికి జ్వరం తగ్గిపోగానే, తనని గురించి నిజానిజాలు చెప్పివేయ నిశ్చయించుకుంది. అతను యిప్పుడైనా సరే సరి లేకపోతే అతని జీవితంనుండి తను తప్పుకోవటమే మంచిది అని గట్టిగా నిశ్చయించుకుంది.

మంజుల యిచ్చిన నోట్ కేసు తెరిచింది. అందులో నుంచి నోట్సు తీసి ఈ వ్యాధికి సంబంధించింది చదివింది. సొంజిలోక

(11-వ పేజీ చూడండి)


నొప్పియా?



ఫెన్‌సిక్

సామాన్య మందులకంటె

అతి వేగంగా పనిచేయును

* నొప్పులను బాధలను నివారించుతుంది.
* జ్వరములను శమనపరుస్తుంది
* ఎక్కువ సుఖము గలిగించుతుంది.




జ్ఞాపకముంచుకోండి ఎల్లప్పుడూ ఫెన్‌సిక్ సిద్ధంగావుంచుకోండి

(2 బిళ్లలుగల కవరులో దొరకుచున్నవి)

ఫెన్‌సిక్ — చాల నిరపాయకమైన సూత్రము — ఫెన్‌సిక్

PHY-5C-TEL

## ★ రేణుక ★

(12-వ పేజీ తరువాయి)

మందు ఎక్కించి ఇంజక్షన్ చేసింది. ఇంతలో రాజా డాక్టర్ని తీసుకువచ్చాడు. ఆతడు మూర్తిని కొంతసేపు పరీక్ష చేసి నిష్ప్రయోజనంగా లేచి నిల్చున్నాడు. డాక్టర్! ఏమయ్యింది అన్నాడు రాజా ఆదుర్దాగా. ఇది మెదడుకి సంబంధించిన జ్వరం. వెంటనే ఆరు ఇంజక్షనులు యివ్వాలి. ఆ బాటిల్స్ నాదగ్గర లేవు. అవి చెయ్యకపోతే చాలా ప్రమాదం అన్నాడు డాక్టరు. ఇంక ఎక్కడా దొరకవా డాక్టరుగారూ అన్నాడు రాజా. అతని కంఠాన్ని దుఃఖచ్ఛాయలు క్రమ్మివేశాయి. బెజవాడలో దొరకవనే చెప్పవచ్చు అన్నాడు డాక్టర్.

అంతవరకూ కిటికీదగ్గర నిలుచున్న రేణు, డాక్టర్ గారూ ఆ యింజక్షను నేను చేశానులెండి అంది శూన్యంలోకి చూస్తూ.

మీరా మీరు! అంటూ ఆశ్చర్యంగా నోరు తెరిచాడు రాజా.

మీరు డాక్టరు చదివారా అంటూ ప్రశ్నించాడు డాక్టరు.

లేదుగాని అనుభవం వుంది అంటూ ప్రక్కనవున్న తలుపు తెరచుకుని లోపలకు వెళ్ళిపోయింది రేణు. ఇది ఏమి అర్థంగాక బయటకు నడిచారు రాజా, డాక్టరు.

ఆ మర్నాడు రాజా డాక్టరు వచ్చేవరికి మూర్తి లేచి కూర్చున్నాడు. డాక్టరు చూస్తూ "రాత్రి మీ భార్య యింజక్షను చేయటం మంచిది అయ్యింది. ఆ యింజక్షన్ బాటిల్స్ మా దగ్గరకు యింకా రాలేదు" అన్నాడు.

ఎవరి సంగతి మీరు చెప్పేది అన్నాడు మూర్తి అర్థంగాక.

'నీ భార్య సంగతిరా' అన్నాడు రాజా.

మూర్తి మతిపోయినవాడిలాగా చూస్తున్నాడు. మూర్తికి కాఫీ తీసుకువచ్చిన రేణు డాక్టర్ని చూసి కంగారుపడింది. ఏమమ్మా నువ్వు డాక్టర్ కానప్పుడు అంత ఖరీదయిన యింజక్షన్ బాటిల్స్ ఎలా వచ్చాయి అన్నాడు డాక్టరు సంశయ నివృత్తికోసం.

"బొంబాయిలో లేడి డాక్టర్ మంజులా దేవి దగ్గర కొంతకాలం వున్నాను. అవి జ్ఞాపకార్థం కొన్ని మందులు యిచ్చింది" అంది రేణు.


**ఆయుర్వేదౌషధములు.**

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

**వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.**

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి . 7-2-148 హిస్సాంగంజి, పాత పోలీసుస్టేషను ఎదుట.

**అతి చౌక! త్వరపడండి!**

మంచి సువాసనలుగల రూ 12 లకు అమ్మబడుచున్న 4 రకాల మంచి అత్తరు సీసాలు, అందరికి తెలియజేయుటకుగాను, ఇప్పుడు రూ 6 లకే యివ్వబడుచున్నాయి. పోస్టుఖర్చులు [illegible]. ఇవన్నీ మీరు రోజూ వాడినా, ఒక సంవత్సరం ఆనందించుటకు సరిపోవును. రోజుకొక రకము వాడి సంతోషించవచ్చు. మీవారికి బహుమతిగా యివ్వవచ్చు. మీ యింటిని, మనస్సును సంతోషపెట్టే సువాసనలమయం, వీటితో చేయవచ్చు. ఈ 4 సీసాలు, 4 రకాల మరుపురాని మంచి సువాసనలు. ఒకరికొకసారి మాత్రం పంపబడును.
భారత్ సెంటు ఇండస్ట్రీస్, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును. SWASTIK.



**ఫూపు మీ అదృష్టం చెప్పగలదు**

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యాప్తును గురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము ఏవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా [illegible] పైన పంపబడును. మేము పంపిన ఫలితము మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒక సారి పరిక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

హాస్యరంగములోని ఘట్టములలో ఒకటి ప్రతివారం సరిపోదా? లేక హాస్యభరితమైన కార్టూన్ సరిపోదా? అన్నది తెలియకపోయినను, తమిళ వారపత్రికల ముఖచిత్రములు ఎంతో మేలనిపిస్తుంది. ఏదియైనను యీ వినూత్న ముఖచిత్రముల 'సీరియల్'ను మార్పు ప్రయత్నింతురని నమ్ముచున్నాను.

సురేంద్ర, (వెల్లూరు)

## కొత్త రేకు

మీరు ప్రచురిస్తున్న "తెలుగు వెలుగులు" వ్యాసాలను మున్ముందు పుస్తకరూపాన్న వెలువరించి మా లాంటి పాఠకుల కోర్కెను సఫలం చేస్తారని ఆశిస్తున్నాను. "తెలుగు వెలుగులు" పుస్తకరూపాన్న వెలువడినట్లు తెలుగు సారస్వతపుష్పం మరొక కొత్తరేకు తొడుగుతుందని నా అభిప్రాయం.

కంచర్ల వెంకటరమణా, (పూనా).

* * *

ఏప్రిల్ 13వ తేదీ పత్రికలో తెలుగు వెలుగు గదిపూర్ణంగా వెలిగింది. సప్తస్వర సార్వభౌముడు శ్రీ సాలూరి రాజేశ్వరరావు "తెలుగు వెలుగు"లకు నోచుకోరని భావించాం; కాని నాలుగోనాటికి ఆ అవకాశం ఇచ్చారు.

"రాజేశ్వరరావు చేసిన పాటలలో ఏది గొప్పదన్న ప్రశ్నకు సప్తస్వరాలలో ఏది ముఖ్యమన్న ప్రశ్నే సమాధానం," ఈ వాక్యాలు రాజేశ్వరరావు గొప్పతనం చాటడానికి చాలవేమో! పరిస్థితులతో కలిసి ఆయన 'కుస్తీ చేస్తున్నాడు" అన్నది వినను వ్యక్తిస్వాతంత్ర్యము కలిగిన 'లో'పాసపై వేగడము సహించరానిది.

పడిమిడి కుమారస్వామి, (బొబ్బిలి.)

* * *

ఏప్రిల్ 13వ తేదీ సంచికలో 7వ పేజీ పేజీ ఫ్రేముకట్టించి పెట్టుకుంటున్నాను

రోహిణి, (నరసారావుపేట.)

* * *

"పరిస్థితులమీద అలిగి తనూ వాటితో కలిసి కుస్తీ చేయటం రాజేశ్వరరావు వంటి బహుముఖ ప్రజ్ఞాశాలికి, సర్వజన ప్రేమపాత్రుడికి భావ్యంకాదు" అని అన్నారు కదూ! రాజేశ్వరరావు ప్రజ్ఞాశాలే కావచ్చు, సర్వజన ప్రేమపాత్రుడే కావచ్చు, కాని మానవమాత్రుడే కదా! తన ప్రజ్ఞని పూర్తిగా ప్రదర్శించటానికి తోటి మానవులలే కేమి, పరిస్థితులే కేమి అడ్డుతగిలినప్పుడు ఆ ప్రతిబంధకాల్ని ఎదుర్కోవలేక పోవడం 'కుస్తీ' చేయడం అవుతుందా?

చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్ (అనంతపురం)

## శోచనీయం

"13-5-60వ సంచికలో, బహుమతి పొందిన కార్టూన్ 'చెప్పకురా చచ్చేవు" నిర్మలగారి సొంతము కాదు. ఆ కార్టూన్ ఫారిన్ లాంగ్వేజ్ పబ్లిషింగ్ హౌస్, మాస్కో వారు ప్రచురించిన శ్రీ ఇన్ రాడ్లోవ్ గారి "పిక్చర్ స్టోరీస్" అనే పుస్తకంలో ఉన్నది. కుక్క బొమ్మలు ఎలుకను ఉపయోగించారు నిర్మలగారు!

ఇటువంటి వాటికి బహుమతి కూడా ఇవ్వటం శోచనీయం. ఇకముందైనా ఇటువంటివి జరుగకుండా వుంటారని ఆశిస్తున్నాను."

ము. చంద్రశేఖర్, (మద్రాసు).

మేముకూడా.

## వారం వారం

నిన్ననే (శనివారం) రావలసిన పత్రిక కోసమని హోటల్ దగ్గర బుక్ స్టాల్ కు వచ్చాను. కాని...మరోగంట ఆగాలని బాయ్ అనగానే ఎదురుగా వస్తున్న బస్సులో ఎక్కి రీడింగ్ రూమ్ వద్దనున్న ఏజెన్సీకి వెళ్ళాను. అక్కడా నిరాశే కలిగింది. మళ్ళీ అదే బస్సులో ఎక్కి తిరుగు ప్రయాణం చేశాను. హోటల్ షాప్ చేరగానే పత్రిక కనుపించింది. ఒక్క క్షణంలో వెళ్ళి కొనుక్కొని మళ్ళీ బస్సు ఎక్కాను. సగం అయిందో రూముకు చేరేటప్పటికి నాడి కట్టతో ప్రారంభించి రాధాని కథను పూర్తిచేసేసరికి రెండయింది. పత్రిక పాతదయింది మళ్ళీ శనివారం వరకు నిరీక్షణం. ఏమిటో కుమారి మీరు మీ పాఠకులను నిరాశాతో ముంచెత్తుతున్నారు ఇంకా చాలా......

చక్రవర్తి, (విశాఖపట్టణం).

* * *

ఇదివరకు సామాన్యంగా చదివే నేను ఇప్పుడు ప్రతి వారపత్రిక ఆతురతతో చూస్తూ ఉంటున్నాను. ప్రారంభించిన "తెలుగు వెలుగులు" శీర్షికలో వ్యాసములు మమ్మెంతగానో ఆకర్షిస్తున్నాయి.

కొండుపాటి వీరరాఘవయ్య (చిల్లపల్లి).

## తప్పు కాదు

18-4-60 వారపత్రికలో "ఉత్తరాలు" శీర్షికలో రెండు ఉత్తరములకు "విమర్శ' కు ప్రశంస" అనీ "ప్రశంస"కు "విమర్శ" అనియు హెడ్డింగ్సు ఇచ్చినారు. అది మీ తప్పా లేక వ్రాసినవారి తప్పా.

# రేణుక

మూర్తికి ఇప్పటికి చైతన్యం కలిగింది. రేణుకోసం చూశాడు ఎప్పుడు వెళ్ళిపోయిందో గాని అక్కడ లేదు. గది గుమ్మం దగ్గరకు వెళ్ళి పిలిచాడు. రేణు పరిగెత్తుకుంటూ వచ్చి అతను కదలకూడదని పక్కమీదే ప్రతిష్ఠించింది. మూర్తి గుమ్మానికి ఆనుకుంటూ నీరసంగా నవ్వి "పరవాలేదు, నేను ఒకటే అడుగుతాను నిజం చెప్తావా?" అన్నాడు

రేణు తలవంచి అలాగేనంది అంది. "ఏం చదివావు' అంటూ అర్థంలేని ప్రశ్న వేశాడు మూర్తి. 'బి. ఎ. పాసయ్యాను' అంది రేణు.

రేణుని దగ్గరకు తీసుకుంటూ నవ్వు తమాయించుకుని "రేణూ: శేఖరం ఈ గారం చదివి నువ్వు చదువురాని మూర్ఖురాలివేమో అనుకున్నాను" అన్నాడు.

ఎవరు అడ్వొకేట్ జగన్నాథరావ్ కొడుకేనా' అంది రేణు

మూర్తి ఆశ్చర్యపోతూ అవును 'నీకెలా తెలుసు' అన్నాడు.

"అతను నా క్లాస్ మేట్. ఎప్పుడూ ఆట పట్టిస్తూ ఏడిపిస్తూ వుండేవాడు. ఒకసారి నన్ను ఏదో అంటే కాలిచెప్పుతో కొట్టాను." అంది రేణు

ఇక యిప్పుడు అవన్నీ ఎందుకులే రేణూ వాడికి తగినశాస్తే చేశావు గా. నీ ఎడల చాలా అన్యాయంగా ప్రవర్తించాను నన్ను క్షమించు రేణూ" అన్నాడు.

"మీ హృదయంలో చోటు లభించింది అంతే చాలు" అంటూ అతని హృదయం మీద వాలిపోయింది రేణు. అప్పుడే లోపలికి వచ్చిన పార్వతమ్మ యీ దృశ్యం చూసి ఆనందం పట్టలేక దేవుడి గదిలోకి పరిగెత్తి దేవుడి ముందు సాష్టాంగపడింది.